# జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలఏళ్ల నాటి బావిలో పూడిక తీసివేత



**News Update**

Join for Development

**May 2026**

**పర్యావరణం**

# వందల ఏళ్ల నాటి బావిలో పూడిక తీసివేత




**19-05-2026:** ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "జలమే జీవం" కార్యక్రమంలో భాగంగా, స్థానిక 89వ వార్డు యల్లపువానిపాలెం, యల్లపువారి వీధి వద్ద గల వందల ఏళ్ల నాటి క్రితం తవ్విన పెద్ద బావిలో పూడిక తీసివేయడం జరిగింది. బావిలో వున్న ప్లాస్టిక్, గాజు, తదితర వ్యర్థాలను కొంతమంది పని వారితో పాటు స్థానికులు, ఫౌండేషన్ సభ్యులు కలసి బయటకు తీయడం జరిగింది. విశాఖ మహా నగరంలో తీవ్రమైన నీటి ఎద్దడి నేపద్యంలో భూగర్భ జలాలను ఓడిసి పట్టే కార్యక్రమాలను ఫౌండేషన్ నిధులతో చేపట్టనున్నట్టు ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. చుట్టు పక్కల వున్న మేడలపై వాన నీటిని బావిలోకి మళ్ళించే ఏర్పాటు త్వరలో చేయడం జరుగును. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గారు, జేడీ గ్రూప్ సభ్యులు, స్థానికులతో పాటు జీవీఎంసీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




పూడిక తీయక ముందు


పూడిక తీసిన తరువాత



# పర్యావరణం

# వందల ఏళ్ల నాటి బావిలో పూడిక తీసివేత




PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
ఎడిటర్: కోట్యడ శ్రీనివాస్
సెల్: 8333936819, 7013884229
విలేకరులు కావాలి

## వందల ఏళ్ల నాటి బావికి పునర్జీవం.. జేడీ ఫౌండేషన్ 'జలమే జీవం'!



- యల్లపువానిపాలెంలో పూడికతీత పనులు
- భూగర్భ జలాల పెంపునకు ఫౌండేషన్ నడుం
- సహకరించిన జీవీఎంసీ సిబ్బంది, స్థానికులు

గోపాలపట్నం (**భారత్ స్పందన**) మే 19:నగరంలో వేసవి తీవ్రత, నీటి ఎద్దడి పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలను సంరక్షించుకోవడమే ఏకైక మార్గమని జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా..స్థానిక 89వ వార్డు యల్లపువానిపాలెం, యల్లపువారి వీధిలో ఉన్న వందల ఏళ్ల నాటి చారిత్రాత్మక పెద్ద బావికి మంగళవారం పునర్వైభవం తీసుకొచ్చారు.చాలా కాలంగా పూడికకు గుర్రై,వ్యర్థాలతో నిండిపోయిన ఈ బావిని ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు మరియు కార్మికులు కలిసి శుభ్రం చేశారు. బావిలో పేరుకుపోయిన ప్లాస్టిక్, గాజు సీసాలు,ఇతర వ్యర్థాలను శ్రమదానం ద్వారా బయటకు తీశారు.విశాఖ మహానగరంలో భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ఫౌండేషన్ సొంత నిధులతో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపడుతుందని ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ బావి చుట్టుపక్కల ఉన్న ఇళ్లపై పడే వాననీటిని వృధా పోనివ్వకుండా, పైపుల ద్వారా నేరుగా ఈ బావిలోకి మళ్లించేలా త్వరలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.

సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ పూడికతీత కార్యక్రమంలో జీవీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ , సచివాలయ సిబ్బంది పాల్గొని ఫౌండేషన్‌కు తమ మద్దతు తెలిపారు. జేడీ గ్రూప్ సభ్యులు, స్థానిక యువత, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు. శతాబ్దాల నాటి బావిని శుభ్రం చేసి, నీటి వనరులను కాపాడేందుకు ముందుకొచ్చిన జేడీ ఫౌండేషన్‌ను స్థానికులు అభినందించారు.



Volume : 13 Issue : 115 | Wednesday, May-20,2026 NATIONAL TELUGU DAILY | Pages : 4 | Price : 1/-
PUBLISHED FROM : VISAKHAPATNAM, NALGONDA | Circulated in : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HA

## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందల ఏళ్ల నాటి బావిలో పూడిక తీసివేత





గోపాలవట్నం,(దిఇన్వెస్టిగేషన్): జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "జలమే జీవం" కార్యక్రమంలో భాగంగా, స్థానిక 89 వ వార్డు యల్లపువానిపాలెం, యల్లపువారి వీధి వద్ద గల వందల ఏళ్ల నాటి క్రితం తవ్విన పెద్ద బావిలో పూడికను మంగళవారం తీసివేశారు. బావిలో వున్న ప్లాస్టిక్ , గాజు ,తదితర వ్యర్థాలను కొంతమంది పని వారితో పాటు స్థానికులు, ఫౌండేషన్ సభ్యులు కలసి బయటకు తీసారు. విశాఖ మహా నగరంలో తీవ్రమైన నీటి ఎద్దడి నేపద్యంలో భూగర్భ జలాలను ఓడిసి పట్టే కార్యక్రమాలను ఫౌండేషన్ నిధులతో చేపట్టనున్నట్టు ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. చుట్టు పక్కల వున్న మేడ పై వాన నీటిని బావిలోకి మళ్ళించే ఏర్పాటు త్వరలో చేయడం జరుగును అని తెలిపారు. ఈకార్యక్రమశీలో జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ , జేడీ గ్రూప్ సభ్యులు, స్థానికులతో పాటు జీవీఎంసీ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు






పర్యావరణం




# గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కాలేజీలో నుండి వాడిన పెన్నులు సేకరణ




02-05-2026: ఈ రోజు గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పెన్ డ్రాప్ బాక్స్ లు ఓపెన్ చేసి వాడేసిన పెన్నులను సేకరించడం జరిగింది. గత నెలలో వీటిని కాలేజీలో ఏర్పాటు చేయడం విధితమే.



**పర్యావరణం**

# వంద సంవత్సరాల మామిడి వృక్షానికి సంరక్షణ




02-05-2026: ఈ రోజు గోపాలపట్నం బాలికోన్నత పాఠశాలలో డ్రై బ్యాక్ తెగులు సోకిన శత సంవత్సర వృక్షానికి (మామిడి) సంరక్షణ కోసం నిపుణుల సలహా మేరకు పులియబెట్టిన పెరుగును నీళ్ళలో కలిపి పోయడం జరిగింది.

మూడు రోజుల క్రితం ద్రవ జీవామృతం మొక్క మొదలలో వేయడం విదితమే.






## పర్యావరణం




# "జలమే జీవం" పోస్టర్ ఆవిష్కరణ

**05-05-2026**

ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ మహానగరంలో రోజు రోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలమే జీవం కార్యక్రమానికి మద్దతుగా నగర వాసులకు అవగాహన కల్పించుట కొరకు వర్షపు నీటిని ఒడిసి పడదాం, ఇంకుడు గుంతలు నిర్మిద్దాం, భూగర్భ జలాలను పెంపొందిద్దాం,అనే నినాదాలతో ఉన్న పోస్టర్లను విశాఖ జిల్లా రెవిన్యూ అధికారీ, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎం విశ్వేశ్వర నాయుడు గారి చేతుల మీదుగా కలెక్టర్ ఆఫీస్ వద్ద జలమే జీవం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా DRO గారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు ప్రతీ ఒక్కరూ నిర్మించి వాన నీటిని ఒడిసి పట్టాలని చూచించారు. విశాఖా మహా నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న జేడీ గ్రూప్ సభ్యులు ఇంకుడు గుంతలపై నేటినుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారులు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.





# పర్యావరణం "జలమే జీవం" పోస్టర్ ఆవిష్కరణ





RNI No APTEL : 2019/79219
స్వర్ణ విశాఖ
SWARNA VISAKHA
ప్రతిఅక్షరం...ప్రజలపక్షం
Telugu Samaachaara Varthaa Patrika
Editor, S.Venkat Surya,(B.com) Cell -9849353939


## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## "జలమే జీవం" పోస్టర్ ఆవిష్కరణ








విశాఖపట్నం,స్వర్ణ విశాఖ న్యూస్ : జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ మహానగరంలో రోజు రోజుకు భూగర్భ జలాలు అడుగనీటుతున్న నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలమే జీవం కార్యక్రమానికి మద్దతుగా నగర వాసులకు అవగాహన కల్పించుట కొరకు వర్షపు నీటిని ఒడిసి పడదానీ,ఇంకుడు గుంతలు నిర్మిద్దాం, భూగర్భ జలాలను పెంపొందిద్దాం,అనే నినాదాలతో ఉన్న పోస్టర్లను విశాఖ జిల్లా రెవిన్యూ అధికారీ ,అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం విశ్వేశ్వర నాయుడు చేతులమీదుగా కలెక్టర్ ఆఫీస్ వద్ద జలమే జీవం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈసందర్భంగా ఆఖీ మాట్లాడుతూ ఇంకుడు గుంతలు ప్రతీ ఒక్కరూ నిర్మించి వాన నీటిని ఒడిసి పట్టాలని చూచించారు, విశాఖా మహా నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న జేడీ గ్రూప్ సభ్యులు ఇంకుడు గుంతలపై నేటినుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు ఈకార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారులు ,జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.


Volume : 13 Issue :103 | Wednesday, May-06,2026 | NATIONAL TELUGU DAILY | Pages : 4 | Price : 1/-
PUBLISHED FROM: VISAKHAPATNAM, NALGONDA | Circulated in : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HARI)


## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జలమే జీవం పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, (దిఇన్వెస్టిగేషన్): విశాఖ మహానగరంలో రోజు రోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలమే జీవం కార్యక్రమానికి మద్దతుగా నగర వాసులకు అవగాహన కల్పించుట కొరకు వర్షపు నీటిని ఒడిసి పడదాం, ఇంకుడు గుంతలు నిర్మిద్దాం, భూగర్భ జలాలను పెంపొందిద్దాం,అనే నినాదాలతో ఉన్న పోస్టర్లను జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా రెవిన్యూ అధికారీ , అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం విశ్వేశ్వర నాయుడు చేతులమీదుగా కలెక్టర్ ఆఫీస్ వద్ద జలమే జీవం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఇంకుడు గుంతలు ప్రతీ ఒక్కరూ నిర్మించి వాన నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. విశాఖ మహా నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న జేడీ గ్రూప్ సభ్యులు ఇంకుడు గుంతలపై నేటినుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు . ఈకార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారులు , జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.


PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
ఎడిటర్: కోట్యడ శ్రీనివాస్
సెల్ : 8333936819, 7013884229
విలేకరులు కావాలి


## భూగర్భ జలాలను కాపాడుకుందాం!

### జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'జలమే జీవం'

### పోస్టర్‌ను ఆవిష్కరించిన డీఆర్వో విశ్వేశ్వర నాయుడు



విశాఖపట్నం(**భారత్ స్పందన**) మే 05: విశాఖ మహానగరంలో రోజురోజుకు భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "జలమే జీవం"పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జలమే జీవం" కార్యక్రమానికి మద్దతుగా వర్షపు నీటిని ఒడిసిపట్టడం,ఇంకుడు గుంతలు నిర్మించడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటి సందేశాలతో రూపొందించిన పోస్టర్లను విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం. విశ్వేశ్వర నాయుడు మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని సంరక్షించుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.ఇకపై విశాఖ నగరంలోని వివిధ ప్రాంతాల్లో జేడీ గ్రూప్ సభ్యులు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



పర్యావరణం




# వంద సంవత్సరాల మామిడి వృక్షానికి సంరక్షణ

07-05-2026: ఈ రోజు గోపాలపట్నం బాలికొన్నత పాఠశాలలో ఉన్న మామిడి మొక్కకు రెండవ దఫా ద్రవ జీవామృతం వేయడం జరిగింది. గతంలో ఒక దఫా జీవామృతం, పుల్లటి మజ్జిగ మొక్క మొదట వేయడం విదితమే.



## పర్యావరణం

# ఇంకుడు గుంతలు నిర్మిద్దాం
# భూగర్భ జలాలను పెంపొందిద్దాం!
# జేడీ ఫౌండేషన్ పిలుపు




**07-05-2026:** ఈ రోజు “జలమే జీవం” కార్యక్రమంలో భాగంగా స్థానిక 89వ వార్డుకు చెందిన శ్రీరామ్ కన్స్ట్రక్షన్ అధినేత యల్లపు శ్రీను గారు నిర్మిస్తున్న గ్రూప్ హౌస్, మరియు వారి నివాసము వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడం జరిగింది. వాటిని ఈ రోజు జేడీ ఫౌండేషన్ సభ్యులు పరిశీలించడం జరిగింది. భూగర్భ జలాలను పెంచటానికి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కోరారు.











PRGI.NO.APTEL/25/A5332

భారత్ స్పందన

ఎడిటర్: కోట్యడ శ్రీనివాస్
సెల్ : 8333936819, 7013884229

విలేకరులు కావాలి

### ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపు

**89 వ వార్డు లో [జలమే జీవం] కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ పిలుపు**

గోపాలపట్నం(**భారత్ స్పందన**), మే 07:
భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని జేడీ ఫౌండేషన్ సభ్యులు పిలుపునిచ్చారు.“జలమే జీవం” కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని 89వ వార్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.స్థానికంగా శ్రీరామ్ కన్స్ట్రక్షన్ అధినేత యల్లపు శ్రీను నిర్మిస్తున్న గ్రూప్ హౌస్‌తో పాటు ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను జేడీ ఫౌండేషన్ సభ్యులు పరిశీలించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసే ఈ గుంతలు భూగర్భ జలాల మట్టాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.
వేసవి కాలంలో నీటి కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఇంటి వద్ద,అపార్ట్‌మెంట్‌లు,వాణిజ్య సముదాయాలు, నిర్మాణ ప్రదేశాల్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి మళ్లించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడవచ్చని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని,సమాజంలోని ప్రతి వర్గం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జేడీ ఫౌండేషన్ సభ్యులు కోరారు.

**పర్యావరణం**

# జలమే జీవం కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలపై అవగాహన




**08-05-2026:** ఈ రోజు క్రూయిజ్ హోటల్, రుషికొండలో టెక్నాలజీ మేనేజర్, మినిస్ట్రీ ఆఫ్ ఆగ్రో & ఫార్మర్స్ డాక్టర్ జ్యోతిర్మయి గారి అధ్యక్షతన జరిగిన "జలమే జీవం" ఇష్టాగోష్టి సమావేశంలో డాక్టర్ ఆదిత్య గారు వాన నీటిని ఎందుకు సంరక్షించాలి, ఎలాసంరక్షణ చేయాలో అనే అంశంపై వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో రీజనల్ బయో డైవర్సిటి కో ఆర్డినేటర్ శ్రీ జానకీరావు గారు, సాఫ్ట్వేర్ ట్రైనర్ బి. కృష్ణమం నాయుడు గారు, జేడీ గ్రూప్ సభ్యులు టి. మనో రమణి గారు పాల్గొన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో జలమే జీవం అంశంపై పెద్దఎత్తున అవగాహన జేడీ ఫౌండేషన్ చేయడం విధితమే.



**పర్యావరణం**

# మన చెరువు మన బాధ్యత




**16-05-2026:** ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహ యువజన రజక సేవా సంఘం సమక్షంలో గోపాలపట్నం హై స్కూల్ గేట్ దగ్గరలో ఉన్న రజక కాలనీ చెరువు లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన చెరువు మన బాధ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చెరువులో స్వచ్ భారత్ నిర్వహించి పెద్ద ఎత్తున పేరుకు పోయిన గాజు సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేయడం జరిగింది. గోపాలపట్నం పరిసర ప్రాంతాలకు నీటి వనరుగా ఒక్క చెరువు మాత్రమే ఉండటం, రాబోయే వర్షా కాలంలో నీరు భూమిలోనికి ఇంకిపోయే వనరుగా పనిచేసే విధంగా మలచుట కొరకు చెరువులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు శ్రీ అప్పారావు గారు, ఉపాధ్యక్షుడు శ్రీ నరసింగరావు గారు, కార్యదర్శి శ్రీ అప్పలరాజు గారు, ఉప కార్యదర్శి కళ్యాణ్ గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకరాజు గారు, క్యాషియర్ కనకరాజు గారు, జేడీ గ్రూప్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



**పర్యావరణం**

# మన చెరువు మన బాధ్యత









సాక్షి

ON HD

## ప్లాస్టిక్‌ను తరిమికొడదాం

డిప్యూటీ కలెక్టర్ మాధురి



రజక కాలనీ చెరువులో వ్యర్థాలను ఏరుతున్న జేడీ ఫౌండేషన్ సభ్యులు, కాలనీ వాసులు



ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్న డిప్యూటీ కలెక్టర్ మాధురి

గోపాలపట్నం: ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొడదామని డిప్యూటీ కలెక్టర్, పీ4 ప్రత్యేకాధికారి జె.మాధురి అన్నారు. జీవీఎంసీ 92వ వార్డు గోపాలపట్నం రైతు బజారు సమీపంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విశాఖను ప్లాస్టిక్‌రహిత నగరంగా తయారుచేద్దామని పిలుపునిచ్చారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీవో చిరంజీవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపీ, రైతు బజారు ఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**చెరువులో వ్యర్థాల ఏరివేత**

గోపాలపట్నం: గోపాలపట్నం రజక కాలనీ వద్ద జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి చెరువులో ఉన్న వ్యర్థాలను, ప్లాస్టిక్ సంచులను వెలికి తీశారు. స్థానిక నరసింహ యువజన రజక సేవాసంఘం సభ్యులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పెద్ద ఎత్తున సీసాలు ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడ్డాయని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. చెరువలో వ్యర్థాలను వేయడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. ప్లాస్టిక్ నుంచి వచ్చే విషపూరిత కెమికల్స్ నీటిలో కలిసి, బోరు వాటర్ ద్వారా వస్తుందన్నారు. మళ్లీ ఆ నీటినే వాడటం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. రానున్న వర్షాకాలం నాటికి చెరువును శుభ్రం చేద్దామని, కాలనీవాసులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు అప్పారావు, ఉపాధ్యక్షుడు కల్యాణ్, కార్యదర్శి కనకరాజు, కోశాధికారి కనకరాజు, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**60వ వార్డులో..**

మల్కాపురం: 60వ వార్డు గుల్లలపాలెం వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ పి.గణబాబు శనివారం ప్రారంభించారు. అయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని వీడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, జీవీఎంసీ ఉన్నతాధికారులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.



జెండా ఊపి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గణబాబు




## మన చెరువు-మన బాధ్యత

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 92వ వార్డు రజకవీధిలోని శ్రీనరసింహా యువజన రజక సేవా సంఘం, గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 'మన చెరువు-మన బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను సేకరించారు.



చెరువులో వ్యర్థాలను సేకరిస్తున్న సంఘ సభ్యులు

## పర్యావరణం

# పక్షులకు మట్టి నీటి తొట్టెలు, వరి కంకులు ఏర్పాటు













**23-05-2026:** ఈ రోజు జేడీ ఫౌండేషన్ & గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే అక్కయ్యపాలెం బస్ స్టాప్ నుండి (పోర్టు హాస్పటల్ ఎదురుగా) ఎన్ ఏ డి వరకు ఉన్న పబ్లిక్ పార్క్ లోపల వేసవి నేపద్యంలో పక్షులకు మట్టి నీటి తొట్టెలు, వరి కుచ్చులు కట్టడం జరిగింది. ముందుగా పార్కుకు వచ్చిన సందర్శులకు ఇంటి వద్ద పక్షులకు మట్టి నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం వలన వేసవిలో వాటి దాహార్తి తీర్చి సంరక్షణ చేపట్టే విధంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగింది. పార్కుకు రోజూ వచ్చే సందర్శకులకు వాటి నిర్వహణ బాధ్యత అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ పిన్నమనేని శ్రీనివాస్ గారు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణం

# పక్షులకు మట్టి నీటి తొట్టెలు, వరి కంకులు ఏర్పాటు




PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
BHARATH SPONDANA Telugu Weekly
తెలుగు వార పత్రిక
విశాఖపట్నం సంపుటి - 1 సంచిక -22 ఎడిటర్ : కొట్యాడ శ్రీనివాస్ 25-5-2026 - 31-5-2026 పేజీలు - 8 వెల - 5/-
Visakhapatnam volume: 1 issue:22 EDITOR: KOTYADA SRINUVAS 25 - 5 - 2026 - 31 - 5 - 2026 PAGES: 8 PRICE: 5/-


## పక్షుల కోసం నీటి తొట్టెలు

### అక్కయ్యపాలెం నుండి ఎన్ఏడీ వరకు గ్లోబల్ హిందూ హెరిటేజ్, జేడీ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు

విశాఖపట్నం(**భారత్ స్పందన**) మే 23: ఎండలు మండిపోతున్న వేసవి నేపథ్యంలో మూగజీవాలు, పక్షుల సంరక్షణ కోసం గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ మరియు జేడీ ఫౌండేషన్ సంయుక్తంగా ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. నేషనల్ హైవే పరిధిలోని అక్కయ్యపాలెం బస్ స్టాప్ (పోర్టు హాస్పిటల్ ఎదురుగా) నుండి ఎన్ ఏ డి వరకు ఉన్న పబ్లిక్ పార్కులలో పక్షుల కోసం మట్టి నీటి తొట్టెలను, ఆహారం కోసం వరి కుచ్చులను (వరి కంకులను) ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పార్కుకు విచ్చేసిన సందర్శకులతో నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద పక్షుల కోసం మట్టి తొట్టెల్లో నీటిని ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా తీవ్రమైన ఎండలకు అల్లాడిపోయే పక్షుల దాహార్తిని తీర్చి, వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఇక పార్కుల్లో ఏర్పాటు చేసిన ఈ మట్టి తొట్టెల్లో నిరంతరం నీరు ఉండేలా చూసే నిర్వహణ బాధ్యతను రోజూ పార్కుకు వచ్చే స్థానిక సందర్శకులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి పిన్నమనేని శ్రీనివాస్, జెడి గ్రూప్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.






NATIONAL TELUGU DAILY
PUBLISHED FROM: VISAKHAPATNAM, NALGONDA | Circulated in : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HARI)


## గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ మరియు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పక్షులకు మట్టి నీటి తొట్టెలు,వరి కంకులు ఏర్పాటు

విశాఖపట్నం,(దిఇన్వెస్టిగేషన్):వేసవి కాలం నేపథ్యంలో నేషనల్ హైవే అక్కయ్యపాలెం బస్ స్టాప్ నుండి (పోర్టు హాస్పటల్ ఎదురుగా) ఎన్ ఏ డి వరకు ఉన్నా పబ్లిక్ పార్క్స్ లోపల పక్షులకు మట్టి నీటి తొట్టెలు, వరి కుచ్చులను జేడీ ఫౌండేషన్ మరియు గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ముందుగా పార్కుకు వచ్చిన సందర్శులకు ఇంటి వద్ద పక్షులకు మట్టి నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం వలన వేసవిలో వాటి దాహార్తి తీర్చి సంరక్షణ చేపట్టే విధంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. పార్కుకు రోజూ వచ్చే సందర్శకులకు వాటి నిర్వహణ బాధ్యత అప్పగించారు. ఈకార్యక్రమంలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి పిన్నమనేని శ్రీనివాస్ ,జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.













## పర్యావరణం




**24-05-2026**

జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురాతన బావి పూడిక తీసివేయడం విధితమే. ఈ రోజు ప్రక్కన ఉన్న డాబా నుండి వర్షపు నీరు బావిలోకి మళ్ళించే పైప్ లైన్ వేయడం జరిగింది.









# పర్యావరణం

## ఆపరేషన్ క్లీన్ స్వీప్

**25-05-2026:** ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక 89వ వార్డు ఆదర్శనగర్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ శానిటరీ, సచివాలయ సిబ్బంది జేడీ గ్రూప్ సభ్యులు కలిసి స్వచ్ భారత్ చేయడం జరిగింది. 89 వ వార్డు ఆదర్శనగర్ పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు సీసాలను, చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి రోజూ వచ్చే జీవీఎంసీ బండికి అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.











# పర్యావరణం

## విత్తన సేకరణ

31-05-2026: ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో చేయబోయే జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయబోవు విత్తనబంతులు కార్యక్రమానికి గంగరావి, బాదం, టూబాబియా, ఆముదం తదితర విత్తనాలు సేకరణ చేస్తున్న గ్రూప్ సభ్యులు.














# విద్యాదానం

## ఫౌండర్ శ్రీ లక్ష్మీనారాయణగారి జన్మదినం సందర్భంగా విద్యార్థిని స్వాతికి రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్య పూర్తి ఉచితంగా

**12-05-2026:** శ్రీ జె.డి. లక్ష్మీనారాయణ గారి పుట్టినరోజు సందర్భంగా, హైదరాబాద్, ఇబ్రహీంపట్నంలోని వాసవీ జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీ రమేష్ మాదారపు గారు, ఎస్. స్వాతి అనే విద్యార్థినికి హాస్టల్ వసతితో పాటు పూర్తి ఉచిత ఇంటర్మీడియట్ విద్యను అందించారు. ఈ అమ్మాయికి 10వ తరగతిలో జె.డి. ఫౌండేషన్ సహాయం చేసింది, దాంతో ఆమె మంచి మార్కులు తెచ్చుకుంది. ఆమె తల్లి ఇళ్లలో పని చేసుకుంటూ ఒంటరిగా కుటుంబాన్ని పోషిస్తోంది. మేము ఆ విద్యార్థినిని, ఆమె తల్లిని కాలేజీ క్యాంపస్ చూపించడానికి తీసుకువెళ్లాము. వారు కాలేజీని చూసి సంతృప్తి చెంది, అడ్మిషన్ తీసుకోవడానికి అంగీకరించారు. కళాశాల డైరెక్టర్ శ్రీ రమేష్ గారు ఇచ్చిన రెండు సంవత్సరాల ఉచిత ఇంటర్ విద్య ఆఫర్ లెటర్‌ను, జె.డి. ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారి చేతుల మీదుగా ఆ విద్యార్థినికి అందించారు. విద్యార్థిని స్వాతి, ఆమె తల్లి.. శ్రీ జె.డి. లక్ష్మీనారాయణ గారికి మరియు శ్రీ రమేష్ గారికి తమ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతితో పాటు, మరికొందరు విద్యార్థులు కూడా శ్రీ లక్ష్మీనారాయణ గారి చేతుల మీదుగా సహాయ పత్రాలు (గ్రాంట్ లెటర్లు) అందుకున్నారు. ఫౌండేషన్ సహాయంతో చదివి పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని స్వాతికి ఫౌండర్ గౌరవ శ్రీ లక్ష్మీనారాయణగారి జన్మదినం సందర్భంగా రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్య పూర్తి ఉచితంగా అందించటానికి ముందుకు వచ్చిన వాసవి జూనియర్ కాలేజి. స్వాతి మరియు ఆమె తల్లి సునీత జె.డి. ఫౌండేషన్ కు మరియు చైర్మన్ శ్రీ జె.డి. లక్ష్మీనారాయణ గారికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.



# విద్యాదానం



ESTD: 2001

Cell: 6262119999
9490095096

**VASAVI JUNIOR COLLEGE**

(Rc.No. 28006/58316/c16-1/2002-2003), College Code 58316
H.No. 7-562/2, Near HP petrol bunk, Opp, Vaishnavi Function Hall,
Ibrahimpatnam, Ranga Reddy Dist. Telangana 501 506.

Letter No:

Date: 13.05.2026

ధృవీకరణపత్రం

ఇందుమూలముగాతెలియజేయునదిఏమనగా, వాసవిగ్రూప్ ఆఫ్ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో, ప్రజాసేవలో తనదైన ముద్రవేసిన, యువతకు ఆదర్శప్రాయులైన, రిటైర్డ్ అడిషనల్డీజీపీ మరియు మాజీ జాయింట్డైరెక్టర్సీబీఐ గౌరవనీయులు శ్రీవి.వి. లక్ష్మీనారాయణ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని, తేదీ 03-04-2026 న మాసంస్థ ఒక మహత్తరమైన విద్యాసేవా కార్యక్రమానికి శ్రీకారంచుట్టడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నాము "విద్యద్వారానేసమాజఅభివృద్ధిసాధ్యం" అనేగొప్పఆలోచనతో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ కలలను ఆపుకోకుండా ప్రతివిద్యార్థి ఉన్నతశిఖరాలను చేరుకోవాలనేలక్ష్యంతో, నిరుపేద విద్యార్థులకు అండగానిలిచి వారికి నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో మాసంస్థ ఈ విశిష్టనిర్ణయాన్ని తీసుకుంది

ఈవిద్యాసంవత్సరానికిగాను, సింగిల్పేరెంట్కుటుంబానికి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని శ్రీమతి/కుమారి *సంపంగిస్వాతి* గారిని ఎంపికచేసి, ఆమె భవిష్యత్తు ఉజ్వల ఉండాలని ఆకాంక్షిస్తూ, ఇంటర్మీడియట్రెండు సంవత్సరాలపూర్తి విద్యను రెసిడెన్షియల్విధానంలో పూర్తిగా ఉచితంగా అందించుటకు వాసవిగ్రూప్ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్సర్వంగా ముందుకువచ్చింది.

అందువల్ల,పైవిద్యార్థినికి రెండు సంవత్సరాల పాటు ఎలాంటి ట్యూషన్ఫీజు, హాస్టల్ఫీజు మరియు ఇతర విద్యా సంబంధిత చార్జీలు లేకుండా పూర్తి ఉచిత విద్యను అందించబడునని ధృవీకరణపత్రం ద్వారా తెలియజేయుచున్నాము.

ధృవీకరణపత్రంన్ని గౌరవనీయులు శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ గారి ఆశీస్సులతో మరియు వారి ప్రేరణతో అందజేయడం మాసంస్థకు ఎంతో ఆనందకరమైన విషయం. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి, సమాజానికి ఆదర్శంగా నిలిచి, తమకుటుంబాలకు మరియు దేశానికి గర్వకారణమవ్వాలని మనస్పూర్తిగా ఆశీర్వదిస్తున్నాము.

"పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదు" అనే సందేశాన్నిసమాజానికి చాటుతూ, మరెందరో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాలను వెలుగులతో నింపుకోవాలని వాసవి గ్రూప్ఆఫ్ఇన్స్టిట్యూషన్స్ ఆకాంక్షిస్తుంది.

03/04/26

PRINCIPAL
VASAVI JUNIOR COLLEGE
Ibrahimpatnam, R.R.Dist.-501506

ఫౌండర్
శ్రీ లక్ష్మీనారాయణగారి
జన్మదినం సందర్భంగా
విద్యార్థినులకు రెండు
సంవత్సరాల పూర్తి ఉచితంగా
ఇంటర్మీడియట్ విద్య ఉపకార
వేతన పత్రాల అందచేత.





Join for Development
Bringing like minded together.!

స్వయం ఉపాధి

# ఔత్సాహిక మహిళకు స్వయం ఉపాధి

Join for Development
Bringing like minded together.!




22-05-2026

రెండు సంవత్సరాలు క్రితం మన ఫౌండేషన్ ద్వారా మంచిర్యాలకు చెందిన ఔత్సాహిక మహిళ సంధ్యకు టైలరింగ్ మరియు డిజైనర్ వేర్ బిజినెస్ కొరకు సహాయం చేసి ఉన్నాము. కంప్యూటర్ ఎంబ్రాయిడరి మిషన్, ఐదు కుట్టు మిషన్లు ఇవ్వటమే కాక మూడు నెలల రెంట్ కి కూడా మన ముందస్తు సాయం చేసాము. రెండు సంవత్సరా తరువాత నేడు సంధ్య తన కాళ్ళపై తాను నిలబడి తన నెలసరి సంపాదన నుంచి 25 శాతం మన ఫౌండేషన్ కు తిరిగి చెల్లిస్తున్నది. ఇది ఒక గొప్ప విజయగాధ మన ఫౌండేషన్ సేవలలో. అంతేకాక ఎంతో మందికి తాను ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి ఉపాధి కూడా కల్పిస్తున్నది. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణగారు సంధ్య మరియు బృందానికి అభినందనలు తెలియచేసారు.







Vision.

The primary aim of bringing a change in the lives of the people with those who can contribute apart from identifying and committed towards possible development goals

Mission.

The precise goal in bringing together like-minded souls. connecting bright spots and recognize social initiatives. so that together we can make this world a better place .

**FOR DONATION**

SCAN & PAY WITH ANY UPI APP

# TOGETHER WE CAN TRANSFORM

**ALL DONATIONS TO JD FOUNDATION ARE EXEMPTED TAX UNDER 80G**


Address.
201. Sravanthi Apartments
MLA Colony Road 12. Banjara Hills
Hyderabad 500034
Mobile. +91 95819 33369
Email. info@jdfoundation.in


Join for Development
Bringing like minded together..!

JD Foundation Bank Account
Account No 918020069831801
AXIS BANK. MLA Colony
Hyderabad
IFSC Cod. UTIB0003774

/www.fb.com/jdfoundationhyd www.jdfoundation.in